


# వీరసహోదరులు

తిట్లు తన్నులు తింటూ ఎవరేంచేసినా సహిస్తూ, ఇదేదో మహోత్కృష్టమైన శాంతియుత సహజీవన మనే అభిప్రాయంతో ఇలా కిమ్మనకుండా పడి ఉంటే మన జీవితం ఈ లోకంలో నరకప్రాయం అవుతుంది!

ఇతరులకు మేలుచేసే స్వభావం మనది. ఎవ్వరికీ అపకారం చెయ్యని జాతి మనది!... నిజమే!... కాని మన కెవరైనా తీవ్రమైన అపకారం చేసినప్పుడు సహించి పడి ఉండడమనేది మన చేతకానితనానికి ఓ నిదర్శనం అవుతుంది!... అందుచేత మన కపకారం చేసే దుర్మార్గులను అంతమొందించడమే మన ధర్మం. ఈ స్వధర్మాన్ని మనం ఎప్పుడూ విస్మరించకూడదు. లేవండి! శత్రువులను నిర్జించండి!—భగవద్గీతోపదేశాన్ని మరిచిపోకండి. స్వధర్మ రక్షణకై నడుంకట్టండి! ముందుకు పదండి!... వాయువేగంతో ముందుకు దూసుకుపోదాం పదండి!...జై భారత్!'' అంటూనే కుమార్‌సింగ్ తన ప్రియమైన శ్వేతాశ్వంపైకి చెంగున ఎగిరి కూర్చున్నాడు.

''హరహర మహాదేవ'' అంటూ సైనికులంతా మహోత్సాహంతో యుద్ధసన్నద్ధు లయ్యేరు.

వారిక బయలుదేరతారనగా ధవళవర్ణాంబరధారిణి, దివ్య తేజస్విని అయిన ఒక యువతి శ్వేతాశ్వంపై ఎదురుగా వచ్చి—''ఆగండి! యుద్ధంచేసి ఆంగ్లేయులను జయించగలిగే స్థితిలో ఇప్పుడు మనం లేము! అందుచేత వెనక్కి మరలండి'' అని నిరుత్సాహ పరిచింది.

అది ఒక అశుభసూచన అని కొంత మంది భావించేరు.

కుమార్‌సింగ్ ఆ యువతిని సమీపించి ఆమె తలమీద గోముగా నిమురుతూ—''శాంతి! [illegible]లైన ఆంగ్లేయులు శాంతియుతమైన సంప్రదింపుల ద్వారా మన దేశాన్ని వదిలిపెట్టి పోతారనుకోడం అవివేకం!—దెబ్బకు దెబ్బతీసి వాళ్లని ఈ దేశంలోంచి తరిమివెయ్యాలి!'' అని అన్నాడు.

''ప్రభూ!... అందుకిది సమయం కాదు. సమయాసమయాలు నెరిగి ప్రవర్తించడం వివేకవంతుల లక్షణం! నేడు ఆంగ్లేయులు అధునాతనమైన ఆయుధాలతో మంచి శక్తివంతులుగా ఉన్నారు. వారికివి మంచి అదృష్ట దినాలు! భగవంతుడు వారికి అనుకూలంగా ఉన్నాడు. ఈ పరిస్థితిలో వారి నెదిరించి జయించడం అసంభవం! వీరావేశంతో యుద్ధానికి తలపడితే అనర్థమే సంభవిస్తుంది!... మన దేశీయులు [illegible] ఎంతటి మహావీరులైనప్పటికీ ఆంగ్లేయుల శక్తివంతమైన నూతనాయుధాలముందు [illegible] పారిపోతారు. అందుచేత యుద్ధానికి [illegible]—మీ [illegible]


ఇంగ్లీషు టెరిలిన్



పాంట్, షర్టు ముక్కలు (1.25 & 2.15 మీటరు) రెండు ముక్కలకు క్లియరెన్సు అమ్మకపు ధర రు. 25/-లు. రెండుసెట్లు (2.50 & 4.30 మీటరు) రు. 48/-లు. సూటు నిడివి ఇంగ్లీష్ టెరిలిన్ (3 మీటర్లు) రు. 40/- వి.పి.పి. చార్జీలు రు. 2-50.

ARVIND AGENCIES (WAP-25),
Box 1408, Delhi-6.






ఎంబ్రోసియా

వారి

డ్రింకోల్

పలురకముల
పళ్ళరసములతో
తయారుచేయబడినది

ఎంబ్రోసియా
ట్రేడింగ్ ఎంటర్‌ప్రైసెస్,
పోష్టుబాక్సు నెం. 543, విజయవాడ-1.



మీ కేశ శృంగారం
ఎట్టిదైనాగాని



మీకు విశ్వాసాన్ని కలిగించుటకు అద్దమైన కేశపోషణకు
కేశవర్ధిని
ఉపయోగించుటకు
సిద్ధముగా
కేశవర్ధిని
రెడీ మిక్స్‌డ్
హేర్ ఆయిల్

కేశవర్ధిని
షాంపు
కేశములకు శుభ్రతను, నవనవలాడే ఉంపును, సౌగంధిక పుష్పముల వాసన... స్నానపౌడర్ అన్ని షాపు స్టోర్సులో లభించును.




కేశవర్ధిని ప్రాడక్ట్సు,
మదాసు-14.


# వీర సహోదరులు

సమస్యాపరిష్కారానికి అహింసాయుతమైన మార్గాన్ని సాగించడం మంచిది!'' అని సలహా ఇచ్చింది శాంతి.

శాంతి ఈ సలహా యుద్ధోన్ముఖులై ఉన్న ఆ వీరసైనికులకెవరికీ నచ్చలేదు.

శాంతిని పరిహసించేరు!

ఆమెవేపు జుగుప్సాకరంగా చూసేరు!

"మహోజ్జ్వలంగా ప్రజ్వరిల్లుతున్న విప్లవాగ్నిని చల్లార్చడానికి ప్రయత్నించడం మహా విద్రోహమే అవుతుంది!'' అని ఆవేశంతో అరిచేడు ఒక వీరుడు.

శాంతి ప్రశాంత వదనంతో ఆ వీరుడి ముఖంలోకి చూస్తూ "విశ్వర్‌సింగ్!... నేను విప్లవ విద్రోహిరాలును కాను! భారతమాత దాస్యశృంఖలాలను ఛేదించడానికి నా ప్రాణాన్ని అయినా ఇవ్వడానికి నేను వెనకంజ వెయ్యను. కాని యుద్ధానికి నేను సుముఖురాలను కాను. ఈ మహత్కార్యాన్ని శాంతియుతమైన పద్ధతిలో సాధించాలని నా సంకల్పం!'' అంది స్థిరకంఠంతో.

"క్షాత్ర తేజము, బ్రహ్మతేజము విజృంభించవలసిన ఈ సమయంలో శాంతి కాముకతతో మనం విరోధించినట్లయితే, మనం ఇంకెంతో అధికంగా అణగద్రొక్కివెయ్యబడతాము. మనం దైహికంగా దుర్బలులం కాదన్న సంగతి ప్రపంచానికి తెలియజెయ్యవలసిన సమయం ఆసన్నమయింది. ఇంకా మనం మీనమేషాలు లెక్కపెడుతూ కూర్చుంటే ఇక తల ఎత్తడానికి కూడా వీలు లేనంత ఘోరంగా అణచివెయ్యబడతాము. మనకు కావలసినవి రక్తంలో శక్తి, నరాల్లో బలము, వజ్రసదృశమైన మనోనిశ్చయము కాని శాంతి అనే పేరుతో పిరికితనాన్ని చేర్చే భావాలుమాత్రం కావు!'' అని విశ్వర్‌సింగ్ మరింత ఉద్రిక్తుడై అన్నాడు.

విశ్వర్‌సింగ్‌వేపు శాంతి మందస్మిత మధురవదనంతో చూస్తూ—"సెబాష్!...భారత వీరుడు మాట్లాడవలసిన తీరులోనే నువ్వు మాట్లాడేవు. నీ వీరత్వం నన్ను ఉత్తేజితురాల్ని చేస్తూంది!'' అని కొంచెంసేపు ఊరుకొని—"మీరంతా కలిసి రూపొందించిన ఈ విప్లవ పథకంలో నిర్మాణాత్మక దృష్టి ఉన్నంత అవసరమేమీ నిర్మాణాత్మక దృష్టి లేదేమోనని నేను భావిస్తున్నాను! ఆంగ్లేయుల పరిపాలనను అంతమొందించే విషయంలో భారతీయులెవ్వరూ వ్యతిరేకులు కారు. కాని ఆంగ్లేయుల పరిపాలన అంతమొందించిన తరవాత భవిష్యత్తుకు సంబంధించిన మీ పథకం సవ్యంగా రూపొందించబడలేదని నా అభిప్రాయం. భారతదేశం మళ్లీ ఛిన్నాభిన్నమై మొగలులు, మరాఠీలు, రాజపుత్రులు వారివారి పరిపాలనే ఈ భారతదేశంలో మళ్లీ కొనసాగించాలంటారా?... ఏ పరిస్థితుల పట్ల భారతీయులు ఎంతో విసిగెత్తి విదేశీయుల ప్రవేశం పట్ల, వారి ఆధిపత్యం పట్ల ఉదాసీనత వహించేరో అవే పరిస్థితులు మళ్లీ పునరావృతం కావడానికే అయితే ఈ రక్తపాతమంతా అనవసరం! పాటలీపుత్ర సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత ఆ మూలనుంచి ఈ మూల వరకు యావద్భారతము బ్రిటీషు ప్రభుత్వం వంటి శక్తివంతమైన నాయకత్వంలో ఎప్పుడూ ఉండలేదు!.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అఖండ భారతదేశాన్నంతటిని పరిపాలించగలిగే మహత్తరమైన సుసంఘటితమైన శక్తిని మనం సంపాదించుకోవాలి. అంతవరకూ తొందరపడకూడదు. భారతదేశంలో జాతీయ సమైక్యత మనం మొదట సాధించాలి. జాతీయ సమైక్యత అంటే చెదరి ఉన్న ఆధ్యాత్మిక శక్తులను సమీకరించడం అన్నమాట! ఒకే ఒక ఆధ్యాత్మిక లక్ష్యాన్ని స్పందించే హృదయాల సమైక్యంలోనే జాతీయత ఇమిడి ఉంటుందనే సత్యాన్ని ఎప్పుడూ విస్మరించకూడదు. మనం ఆంగ్లేయులను జయించాలి అంటే ముందుగా జాతీయ సమైక్యం సాధించాలి!'' అని ఉద్విగ్నురాలై అంది శాంతి.

ఆమె ఎంత దూరదృష్టితో ఇలా అందో విశ్వర్‌సింగ్ కొంతవరకు అర్థంచేసుకోగలిగేడు. నాలుగు కోట్లమంది ఆంగ్లేయులు సుమారు ముప్ఫై కోట్లమంది ఉన్న భారతీయులను ఎలా లొంగదీసుకో గలిగేరని తనను తాను ప్రశ్నించుకున్నాడు. ఆనాడు భారతీయులు ఈర్ష్యాసూయలతో మహాస్వార్థపరులై ఆర్య ద్రావిడ, బ్రాహ్మణాబ్రాహ్మణ, శైవవైష్ణవాది విభేదాలతో తలకొక ఊహతో కుమ్ములాడుకుంటూ ఉండేవారు!... లేకపోతే ముప్ఫది కోట్ల భారతీయులను విదేశీయులు అవలీలగా జయించ గలిగేరు.

ఆంగ్లేయుల నెదిరించి విజయలక్ష్మిని చేపట్టాలంటే శాంతి చెప్పినట్లు భారతీయులలో జాతీయ సమైక్యం ముందుగా సాధించవలసి ఉంటుందని విశ్వర్‌సింగ్ గ్రహించేడు.

"బాగా ఆలోచించి చూస్తే ఎంతో దూరదృష్టితో శాంతి ఈ మాటలన్నట్లు అనిపిస్తూంది!'' అన్నాడు విశ్వర్‌సింగ్.

తనను కొంతవరకు అర్థంచేసుకున్న విశ్వర్‌సింగ్‌వేపు ఎంతో ఆనందంతో చూసింది శాంతి.

ఆమె చూపులో చూపు కలిపేడు విశ్వర్‌సింగ్!

సైనికులలో రెచ్చగొట్టబడిన వీరావేశం కాస్త చల్లారుతూండడం గమనించేడు కుమార్‌సింగ్! శాంతివేపు ఎంతో ఆప్యాయంగా చూస్తూ—"శాంతి! ప్రస్తుతం మనం ఏ స్థితిలో ఉన్నామో గ్రహించలేనంతటి అమాయకుణ్ణి కాదు నేను!... విద్రోహమై ఉన్న మనజాతిని మేల్కొలిపి కర్తవ్యాన్ని ప్రబోధించడం కోసమే ఈ విప్లవం ఉద్దేశించబడింది. కొన్నివేలమంది భారతీయుల రక్త తర్పణతో జాతీయ సమైక్యం తప్పక సిద్ధిస్తుందని నా నమ్మకం. జయాపజయాల మాట ఎలాగ ఉన్నా ఈ విప్లవ జ్వాల భారతీయులందరిని స్వధర్మ రక్షణకై కంకణధారులను చేసి స్వాతంత్ర్యాభిలాషను కలగజేస్తుంది. జాతికి నూతన చైతన్యాన్ని చేకూరుస్తుంది! ఒకవేళ దురదృష్టవశాత్తూ అపజయమే సిద్ధిస్తే ఇది భారతజాతికి మరింత మహత్తరమైన శక్తిసూర్తి నిస్తుంది. శాంతియుతమైన పద్ధతులలో ఎటువంటి క్లిష్ట సమస్యలనైనా పరిష్కరించుకోవాలనే అభిలాష, అశాంతియుతమైన ఒక మహా సంగ్రామానంతరమే సాధారణంగా మానవులకు కలుగుతుంది. మన సైనికబల్గం

ఎంత శక్తివంతమయినదో వారి కొకసారి రుచిచూపిస్తే, ఆ తరవాత శాంతియుతమైన సంప్రదింపులకు వాళ్లంతట వాళ్లే దిగివస్తారు. మొదటినుంచి శాంతియుతమైన సంప్రదింపులంటే వాళ్లు లొంగిరారు! మనం స్వతహాగా శాంతి కాముకులమే అయినా స్వధర్మ రక్షణకోసం, జాతిని సుసంఘటిత పరచడంకోసం ఈ రక్తపాతం అనివార్యం! అందుచేత నీ ప్రబోధాలతో ఈ జాతీయ విప్లవ సంఘాన్ని ప్రభావితం చెయ్యకు. నీకు చేతనయితే ఒక పనిచెయ్యి! ఇప్పుడు మన జాతిలో రెండు రకాల మనుష్యులు ఉన్నారు. సంకుచిత దృక్పథం వల్ల, అజ్ఞానం వల్ల నేటి సమాజానికి ఎందుకూ పనికిరాని, కుళ్లు కంపు కొడుతున్న కొన్ని బూజు పట్టిన సంప్రదాయాలను పట్టుకొని వేలాడుతున్న వారు మొదటి రకం!... కాలానుగుణంగా మన పాత పద్ధతులలో కొన్నింటిని మార్చుకోవలసిన అవసరం ఉందని ఇటువంటివాళ్లకు బాగా నచ్చచెప్పాలి. ఇకపోతే రెండోరకం నవ్యతా వ్యామోహంతో పాశ్చాత్య నాగరికతను అనుకరించడమే అభ్యుదయ మనుకొనేవాళ్లు! పాశ్చాత్యుల భౌతిక నాగరికతను చూసి అబ్బురపడి ఆధ్యాత్మికత్వాన్ని విడిచిపెట్టి భారతీయ సంస్కృతిని విస్మరిస్తే అనతికాలంలోనే మన జాతి సర్వనాశన మయిపోతుందనే భయంకరమైన సత్యాన్ని ఈ రకమైన వాళ్లకు తెలియజెయ్యి! ఇక ఏమీ జాప్యం చెయ్యకుండా నువ్వీ పనికి పూనుకో. వెళ్లు!... నువ్వింక మా విప్లవ మార్గాని కడ్డురాకు!'' అంటూ గుర్రాన్ని అదిలించేడు కుమార్‌సింగ్.

''హరహర మహదేవ...'' అంటూ ఆ సేనా వాహిని శోన్ నదీ తీరం వెంబడి బీహార్‌లోని పశ్చిమార్ణ్య ప్రాంతాలవేపు సాగిపోయింది.

శాంతి నిశ్చల నీరస నిర్వివేవ లోచనాలతో ఆ సేనా వాహిని కనుమరుగు అయ్యేటంతవరకూ నిర్భ్రాంత పోయి చూస్తూ నిలబడిందక్కడ. కనీసం నిస్వర్‌సింగ్ అయినా తనకు తోడుగా మిగిలి ఉంటాడని ఆశించిందామె. కాని, ఆమె ఆశించిన విధంగా జరగలేదు.

## 2

తూర్పు అయోధ్యలో చెల్లాచెదురుగా ఉన్న విప్లవకారుల నందరిని సమీకరించి అత్రోలియా కోటకు సమీపంలో శిబిరం వేసేడు కుమార్‌సింగ్!

అత్రోలియా అజీమ్‌ఘర్‌కు పాతికమైళ్లదూరంలో ఉంది.

కుమార్‌సింగ్ అత్రోలియా కోటకు చాలా దగ్గరలో ఉన్నాడని విని మిల్మన్ నేతృత్వంతో ఆంగ్లేయ సైనికులు హఠాత్తుగా వెళ్లి కుమార్‌సింగ్ సైన్యాలను ఎదిరించేరు!

కుమార్‌సింగ్ సైనికులు అతి ధైర్యసాహసాలతో ఆంగ్లేయ సైనికులను చుట్టుముట్టి వారిని ఉక్కిరిబిక్కిరి చేసేరు. ఆంగ్ల సైనికులు హడలిపోయి ప్రాణ భీతితో వెనుకకు పారిపోసాగేరు. వారి ఈ బలహీనత కుమార్‌సింగ్‌కు నూతనోత్సాహాన్ని, ధైర్యాన్ని చేకూర్చింది. దృక్పథంలో పడిన ఆంగ్లసైనికులను కాల్చివేస్తూ, వారి దళాలను తుత్తునియలు చేస్తూ అజీమ్‌ఘర్ వరకూ వారిని తరిమికొట్టేడు.

ఈలోగా వారణాసి, ఘాజీపూర్‌లనుంచి మిల్మన్‌కు సహాయపడే నిమిత్తమై కలనల్ డేమ్స్ నేతృత్వంతో మరికొంత సైన్యం వచ్చింది.

అయినా కుమార్‌సింగ్ అధైర్యపడలేదు!

మిల్మన్‌కు పట్టిన గతే డేమ్స్‌కు కూడా పట్టింది!...

కుమార్‌సింగ్ సైన్యాలు విజయభేరి మోగిస్తూ అజీమ్‌ఘర్‌లోకి ప్రవేశించేయి. అక్కడనుంచి విజయోత్సాహంతో వారణాసివేపు పురోగమించసాగేయి.

ఈ పరాజయ వార్త గవర్నర్ జనరల్ కానింగ్‌కు తెలిసింది. అతను అవమానభారంతో ఉడికిపోయి క్రిమియన్ సమరవీరుడైన లార్డ్ మార్క్‌కేర్‌ను పిలిచి కుమార్‌సింగ్‌ను అజీమ్‌ఘర్‌వద్ద ఎదుర్కొనవలసిందని ఆజ్ఞాపించేడు.

కుమార్‌సింగ్ ఆ నాడు అతులిత ధైర్యసాహసాలతో రణరంగమంతా తానై భాసించి అతి చాకచక్యంతో ఆంగ్లేయ సైన్యాల వెనకకు చేరి, ఉన్న కొద్దిపాటి తుపాకులతోను అగ్ని వర్షాన్ని కురిపించసాగేడు. ఆ భయంకరమైన అగ్ని వర్షాన్ని తట్టుకోలేక ఆంగ్లేయుల ఏనుగులు బెదిరిపోయి పారిపో నారంభించేయి. పరిస్థితి విషమించడంతోనే మార్క్‌కేర్ మిగిలి ఉన్న కొద్దిపాటి సైనికులతోను రణరంగాన్ని వదిలి పారిపోయేడు. వారు వదిలిపెట్టిపోయిన ఆయుధాలను కుమార్‌సింగ్ స్వాధీనం చేసుకున్నాడు.

అజీమ్‌ఘర్‌ను విముక్తం చెయ్యడానికి అవకాశంకోసం ఆంగ్లేయ సైన్యాలు ఎదురు చూస్తున్నాయన్న సంగతి కుమార్‌సింగ్‌కు తెలుసు!...

అజీమ్‌ఘర్ వద్ద ఉన్న ఆంగ్లేయులను ఆదుకొనేటందుకై కొంత సైన్యంతో జనరల్ ల్యాగర్డ్ వస్తున్నాడన్న సంగతి గూఢచారుల ద్వారా కుమార్‌సింగ్ తెలుసుకున్నాడు. తాణునది వంతెన పైనుండి ఆ సైన్యం రావలసి ఉంది. అందుచేత మృత్యుభయం లేని మహావీరులను కొందరిని తన సైన్యంలోనుంచి ఏరి, తాణునది వంతెనపై కాపలాగా ఉన్న ఆంగ్లసైనికులను తరిమివెయ్యమని ఆదేశించి పంపేడు.

ఇది ఒక అద్భుతమైన రణ వ్యూహం! అజీమ్‌ఘర్‌ను రక్షించుకొనేటందుకు విప్లవకారులు వంతెనపై దృష్టి సారించేరు కాబోలని ఆంగ్లేయులను భ్రమింపచేసి, వారి దృష్టిని, సైన్యాన్ని అక్కడ కేంద్రీకరింపచేసి, తను జగదీశ్‌పూర్‌వేపు కొంతసైన్యంతో శీఘ్రగతిని పోయి దానిని స్వాధీనం చేసుకోవాలనేది అతని ఉద్దేశ్యం!

కుమార్‌సింగ్ అజీమ్‌ఘర్ వదిలి సురక్షితంగా ఘాజీపూర్‌దారికి చేరేడనే సంకేతం వచ్చేటంతవరకూ వంతెనను అంటిపెట్టుకుని ఉన్న వీరాధివీరులు దానిని ఆంగ్లసైనికులకు క్షణకాలమైనా వశం కానివ్వలేదు. అతులిత ధైర్యసాహసాలతో వంతెనలో ప్రతి అంగుళాన్ని

# నిన్న నేడు రేపు

పి. వి. సి. జోషి

గతాన్ని గతం ముఖాన్ని కొట్టి
కొత్త జీవితానికి శ్రీకారం చుట్టాలన్న
కోర్కెతో ఇంతదూరం పరుగెత్తాను.
ఎంత పరుగెత్తితే మాత్రం ఏమిటిలే లాభం,
నీడలా గతం నన్ను వదిలి పోనప్పుడు!
ఎంత వద్దనుకున్నా బుద్ధి
గతం గోరీలన్నీ తిరిగి తిరిగి
తవ్వడం మానసే లేదు.
ఎంత తప్పించుకుందా మనుకున్నా
ఆశల ఎండమావు లింకా నన్ను
ఆయాస పెట్టడం మానలేదు.
చాకలి గుర్తుల్లాంటి పాప తప్పు
లెంత చెరిపినా చెరిగి పోలేదు.
జ్ఞాపకాల గుండ్లు గుండెల్లో
దాక్కొని, ఉండి ఉండి కలుక్కుమనేంటే
బాధతో మూలగడం మానలేదు.
నన్ను అని ఏం లాభంలే! నేను
నా వశంలో లేని నాడు!
నిన్న, నేడు, రేపు మధ్య గీసిన
అడ్డు గీతలన్నీ చెరిగిపోయి
నాకున్న దొక్కటే నీవై
కాలమంతా దానిలో కలుస్తోంది!

తక్కిస్తూ నిలిచేరు! కుమార్‌సింగ్ ఘాజీపూర్ వెళ్ళే మార్గం చేరుకున్నాడని తెలిసేక విజయోత్సాహంతో తిరోగమించి కుమార్‌సింగ్‌ను కలుసుకున్నారు.

కుమార్‌సింగ్ ఇలా అతి చాకచక్యంతో తప్పించుకు పోయేడని తెలుసుకుని ఆంగ్లేయులు నిర్ఘాంతపోయేరు. అతన్ని పట్టుకోడానికి ఘాజీపూర్ వేపు తమ సైన్యాలను నడిపించేరు. కాని, కుమార్‌సింగ్ పట్టుబడలేదు.

ఆ మహావీరుడు గంగానదిని దాటుతూండగా ఆంగ్లేయులు అతనిని ఎదుర్కొన్నారు.

తుపాకుల భీకర శబ్దాలతో ఆ ప్రాంతమంతా ప్రతి ధ్వనించసాగింది!

నదీ మధ్యస్థంలో ఉండడంచేత శత్రువులను తన పూర్తి శక్తితో కుమార్‌సింగ్ ఎదుర్కోలేకపోయేడు. ఒక తుపాకీ గుండు రంయ్ మని వచ్చి అతని మణికట్టు గుండా దూసుకుపోయింది. ఎనభై ఏళ్ల ఆ వృద్ధ వీరుడు దానిని కూడా లక్ష్యపెట్టలేదు! మణికట్టు అడ్డంగా వేలాడుతూండేసరికి తన రెండవ చేతితో ఖడ్గాన్ని పట్టుకుని మోచేతివరకూ తెగనరికి, "ఓ గంగా భవానీ! నీ ప్రియసుతుడు నీ కిచ్చే ఈ ఆఖరి కాన్క హృదయపూర్వకంగా స్వీకరించమ్మా!" అంటూ దానిని గంగామాయికి అర్పణచేసి ఆవలి గట్టు చేరేడు.

ఆ తరవాత కుమార్‌సింగ్ షహబాద్ అరణ్యాల గుండా తన పూర్వ రాజధాని అయిన జగదీశ్‌పూర్ సమీపించేడు.

ఈ లోగా అక్కడ కుమార్‌సింగ్ సోదరుడైన అమర్‌సింగ్ నిర్ణీతవ్యూహం ప్రకారం అక్కడ ఉన్న ఆంగ్లేయు లందరిని ఆ రాత్రికి రాత్రే మట్టుపెట్టి, కుమార్‌సింగ్ రాజధానిలోకి సురక్షితంగా ప్రవేశించడానికి అవసరమయ్యే ఏర్పాట్లన్నీ చేసేడు!

# వీర సహోదరులు

కుమార్‌సింగ్ ఏ రాజధాని నుంచి అయితే అన్యాయంగా అక్రమంగా ఎనిమిది మాసాల క్రితం తరిమి వేయబడ్డాడో అదే రాజధాని అయిన జగదీశ్‌పూర్‌లోకి అత్యద్భుతంగా, ఆకస్మికంగా, వీరోచితంగా ప్రవేశించేడు!

విశేషం ఏమిటంటే జగదీశ్‌పూర్‌పై కావలాగా ఆగ్రాలో ఉంచబడిన ఆంగ్ల సైనికులకీ వార్త మూడు రోజుల తరవాత గాని తెలియలేదు! ఈ పరాజయ వార్త తెలిసేక ఆదరాబాదరాగా జగదీశ్‌పూర్‌పైకి దాడి వెడలేరు! అప్పటికే బాగా అలిసిపోయి ఉన్నప్పటికీ కుమార్‌సింగ్ సైనికులు ఆంగ్ల సైనికులతో వీరోచితంగా పోరాడి వారిని దూరంగా తరిమివేసేరు.

నూత్న వైభవంతో మళ్లీ సింహాసనాన్ని అధిరోహించేడు కుమార్‌సింగ్!

విధి ఎదురు తిరిగిన కారణంచే తిరిగి సంప్రాప్తమైన ఈ వైభవం అనతికాలంలోనే అంతం పొందింది! తెగిన చేతికి వెంటనే తగిన వైద్య చికిత్స చేయించుకొనేటందుకు అవకాశం లేకపోవడంచేత అది కుళ్లిపోయింది. ఆ మహావీరుడు ధనుర్వాతంతో శాశ్వతంగా కన్ను మూసేడు.

స్వీయభవనంలో స్వేచ్ఛాపతాకం కింద 26—4—1858 వ తేదీని అమరుడయ్యేడు కుమార్‌సింగ్!

ఆ మహావీరుని నిర్యాణానంతరం, అంతటి శౌర్య ధైర్యసంపన్నుడైన అతని సోదరుడు రాజా అమర్‌సింగ్ అతని స్థానాన్ని స్వీకరించేడు!

## 3

అమర్‌సింగ్ ఎంత ధైర్య శౌర్య సాహసాలు గల మహావీరుడో అంతటి ప్రజ్ఞావంతుడు. విప్లవోద్దేశ్యాన్ని సామాన్య ప్రజల కందరికి తెలియజేసేటందుకై ప్రతిభావంతులైన విప్లవ వీరుల నెంతో మందిని నియమించేడు. వారిలో కొందరు జ్యోతిష్కుల వేషంలోను, కొందరు సాధువుల వేషంలోను, కొందరు ఫకీరుల వేషంలోను, కొందరు వర్తకుల వేషంలోను దేశంలో సంచరిస్తూ విప్లవబీజాలు వెదజల్లసాగేరు.

ఈలోగా ఆంగ్లేయులు తమ సైనిక బలాన్ని మరింత అభివృద్ధి చేసేరు. బిహియా, హాతంపూర్, దలిపూర్ ప్రాంతాలలో విప్లవకారులపై అతి తీవ్రంగా దాడిచేయ నారంభించేరు.

హాతంపూర్ ప్రాంతంలో నిస్వర్‌సింగ్ నేతృత్వంతో నడపబడుతున్న సైన్యం తీవ్రమైన పరాజయాన్ని పొందింది. ఎంతోమంది విప్లవ వీరులు నిహతులయ్యేరు.

ఈ సంఘటనతో నిస్వర్‌సింగ్ కాస్త నిరుత్సాహపడి, "ప్రస్తుత పరిస్థితిలో ఆంగ్లేయుల నెదిరించడమంటే మృత్యువును ఆహ్వానించడమేనన్న మాట!" అని అమర్‌సింగ్‌తో అన్నాడు.

"నీ కీ పిరికితనం ఎవరివల్ల ఎందుకు దాపురించిందో నాకు తెలుసు! నువ్విప్పుడు శాంతికాముకుడివై ఉన్నావు! ఈ స్థితిలో విప్లవోద్యమానికి నువ్వెంత మాత్రం పనికిరావు. అందుచేత నిన్నీ ఉద్యమంలోనుంచి తొలగిస్తున్నాను. శాంతివనానికి పోయి అక్కడ హాయిగా శాంతితో కులుకు! ఇక్కడనుంచి తక్షణం వెళ్లిపో!" అని శాసించేడు అమర్‌సింగ్.

నిస్వర్‌సింగ్ మారు మాటాడలేదు.

అతి నిశ్శబ్దంగా శాంతి వనానికి వెళ్లిపోయేడు!

అక్కడ నిస్వర్‌సింగ్‌కోసం వేయికళ్లతో ఎదురు చూస్తూంది శాంతి!

తన ప్రియురాలిని చూడగానే అతని శరీరం ఆనందోద్రేకంతో పులకించింది! ఆమెను బిగియార కౌగిలించుకొని, "శాంతీ! ఇక నీ సాహచర్యంలో నా ఈ జీవిత శేషాన్ని ఏ చీకూ చింతా లేకుండా హాయిగా ఆనందంగా గడిపేస్తాను!" అని అన్నాడు.

ఆమె అతని విశాలమైన నేత్రాలలోకి ప్రేమతో చూస్తూ, "ఈ శాంతి నిన్నెందు కింత అధికంగా ప్రేమిస్తూందో తెలుసా?" అని అడిగింది.

"నా పూర్వజన్మ సుకృతంవల్ల!" అని సమాధానం ఇచ్చేడు నిస్వర్‌సింగ్.

శాంతి తన మృదువైన హస్తంతో అతని వక్షఃస్థలంపై ఎంతో ప్రేమతో నిమురుతూ, "ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఈ శాంతిని నువ్వెన్నడూ విడిచి పెట్టవు కదూ?" అని అడిగింది.


"ఇక నిన్నెన్నడూ విడిచిపెట్టను. ఇక నా సర్వస్వం నువ్వే! నువ్వు నా మహారాజ్ఞివి. నిన్ను విడిచి నేనిక ఒక్క క్షణమైనా జీవించలేను!" అని నిస్వర్‌సింగ్ అనేసరికి శాంతి అతని కౌగిలిలోనుంచి మెల్లగా తప్పించుకొని కాస్త దూరంగా జరిగింది.

ఆమె ఎందుకలా తన కౌగిలిలోనుంచి తప్పించుకొని దూరంగా జరిగిందో నిస్వర్‌సింగ్‌కు అవగతం కాలేదు. తెల్లబోయి ఆమె వేపు ప్రశ్నార్థకంగా చూడసాగేడు!

శాంతి అతని ముఖంలోకి నిశితంగా చూస్తూ, 'నిస్వర్‌సింగ్! ఇప్పుడు ఈ శాంతి హృదయంలో

## కుందేళ్ల కుటుంబం

చిత్రం — ఎ. ఎమ్ వాట్స్ (మద్రాసు.23)



భరించశక్యం కానంతటి తీవ్రమైన అశాంతి దాగి ఉంది! నా ఈ అశాంతికి హేతువు పరమ జుగుప్సాకరమైన దాస్యం! ఈ దుర్భర దాస్యంలోనుంచి విముక్తి లభించే వరకూ ఈ శాంతికి శాంతి లేదు! భయంకరమైన రక్తపాతంతో కాకుండా శాంతి యుతమైన పద్ధతిలో స్వాతంత్ర్య సమరాన్ని సాగించడమే నా లక్ష్యం. నా ఈ లక్ష్య సాధనకు నువ్వు మనస్ఫూర్తిగా సహకరిస్తావనే ఆశతోనే నిన్నింతగా నేను ప్రేమిస్తున్నాను. ఏ లక్ష్యంతో అయితే నిన్ను నేను ప్రేమిస్తున్నానో ఆ లక్ష్యాన్ని సాధించేటందుకు నాతోపాటు నువ్వు ఎన్ని కష్టాలనైనా ఓరిమితో సహించ గలవని ఆశిస్తున్నాను!'' అన్నదామె.

''శాంతియుత సమరమంటే ఏమిటి? సమర మంటేనే అశాంతి కదా? మరి శాంతి ఎక్కడ? ఏమిటో! నా కేమీ అర్థం కాలేదు!'' అన్నాడు నిస్వర్ సింగ్.

ఆమె పెళ్ళిగా నవ్వి, ''అర్థం కాలేదా? అయితే చెబుతాను విను. మనం యుద్ధం చెయ్యం! కాని, సహాయ నిరాకరణం చేస్తాం! ఆయుధాలతో కాక వజ్రకఠినమైన మన ఆత్మబలంతో ఆంగ్లేయులను జయిస్తాం! అయితే ఈ పని చెయ్యడానికి ముందు దేశంలో చెల్లాచెదురుగా ఉన్న జాతీయ శక్తులన్నింటినీ సమీకరించి సుసంఘటితపరిచి జాతీయ సమైక్యం సాధించాలి! మాతృదేశ స్వాతంత్ర్య సముపార్జనకు శాంతియుత సమరమే మన కిక శరణ్యం!'' అంది.

ఆమె ధోరణి నిస్వర్‌సింగ్‌కు అవగతం కాలేదు. శాంతి యుత సమరమంటే ఏమిటో అతని కింకా బోధపడ లేదు! శాంతి రూపొందించిన ఈ పథకం నవ్వుల పాలవు తుందేమోనని భయపడ్డాడతను. కాని, శాంతిని అతను మనస్ఫూర్తిగా ప్రేమిస్తూండడంచేత ఆ పథకాన్ని పాక్షికంగా ఆమోదించేడు.

## 4

ఆంగ్లేయులది పైచేయి అయిన సందర్భాలలో అమర్‌సింగ్ తన సైన్యాలను అతి చాకచక్యంతో నలుదిక్కులకు పంపేసి, శత్రుసైన్యాల దృష్టిని చెదర గొట్టి, నిర్ణీత పథకం ప్రకారం అకస్మాత్తుగా అను కూలమైన ప్రదేశంలో ఒక్కమారుగా ఆంగ్లేయ సైన్యాలపై గట్టి దెబ్బ తీస్తూండేవాడు.

చిత్ర విచిత్ర గతులలో అత్యద్భుతంగా అమర్‌సింగ్ పోరు సలుపుతూండేవాడు. ఎంత అకస్మాత్తుగా రణ రంగంలోకి ప్రత్యక్షం అవుతూండేవాడో, అంత అక స్మాత్తుగానే మాయం అవుతూండేవాడు!

ఏదో మానవాతీతమైన అత్యద్భుతశక్తి అమర్‌సింగ్‌కు ఉందేమోనని బ్రిటిష్ జనరల్ లూగర్డ్ అనుమా నించేడు!

ఇట్టే కనిపించి ఇట్టే మాయమయ్యే శక్తిగల అమర్‌సింగ్‌ను నిర్జించడం ఇక దుర్లభమని నిరుత్సాహ పడ్డాడు లూగర్డ్.

ఆ భయంకరారణ్యంలో ఒకానొకప్పుడు క్రూర మృగాలకు మాత్రమే నిలయమై ఉండే కొండ గుహ లన్నింటిని విప్లవ వీరులతో నింపివేసేడు అమర్‌సింగ్.

ఆత్మరక్షణోద్దేశ్యంతో ఆ అరణ్యంలో ఎన్నో రహస్య పాతాళ మందిరాలను, సొరంగాలను ఏర్పాటు చేయిం చేడు. శత్రువులు ఏమరుపాటుగా ఉన్న సమయంలో నేల ఈనిన విధంగా ఒక్కమారు నలుదిశల నుంచి చుట్టుముట్టి శత్రువులను నిర్జింపుతూండేవారు అమర్‌సింగ్ సైనికులు.

ఇక అమర్‌సింగ్‌ను జయించడం దుర్లభమను కున్నాడు లూగర్డ్. బాగా విసుగెత్తిపోయి నిరుత్సాహ పడిపోయేడు. అవమానభారంతో కుంగిపోయేడు! అమర్‌సింగ్‌తో పోరాడడమంటే మృత్యువుతో పోరాడడమే నని గ్రహించేడు! ప్రాణం మీద తీపితో ఆట ఉద్యో గానికి రాజీనామా చేసి విశ్రాంతి అనే మిషపై ఇంగ్లండు వెళ్లిపోయేడు లూగర్డ్.

ఇక ఎలాగయినాసరే ఈ మహాసమరాన్ని అంతం పొందించాలనే పట్టుదలతో బ్రహ్మాండమైన ప్రయ త్నంతో ఏడు పెద్ద వాహినులను ఏడు వైపులనుంచి ఒకేసారి జగదీశ్‌పూర్ పైకి పంపించేడు బ్రిగేడియర్ డగ్లాస్.



చిలకలజంట

కత్తిరింపు చిత్రం—ఓలేటి నరసింహారావు గుప్త (మదనపల్లి)



మహాత్ముడు

కత్తిరింపు చిత్రం—ఓలేటి నరసింహాలు గుప్త (మదనపల్లి)

# వీర సహోదరులు

ఈ వ్యూహంలో అమర్‌సింగ్ చిక్కుకుపోయాడు! అప్పటికి మిగిలిన నాలుగు వందల మంది విప్లవ వీరుల లోను మూడు వందల మంది 'నౌనది' గ్రామంలో ఆంగ్లేయుల నెదిర్చి నిహతులయ్యారు. ఆత్మాభిమానాన్ని కోల్పోయి ఎంగిలికూడు ఆశించిన భారతీయులు కొంతమంది విప్లవ ద్రోహులై ఆంగ్లేయుల పక్షం చేరడమే ఈ అపజయానికి కారణం!

చివరికి మిగిలిన నూరుమంది విప్లవ వీరులు దెబ్బ తిన్న బెబ్బులులై ఆ మహారణ్యంలో ఆంగ్ల సైన్యాలపై తిరగబడ్డారు!

ఆఖరికి ముగ్గురు మాత్రం ప్రాణాలతో బతికి బైటపడ్డారు! వాళ్ళలో ఒకడు ప్రచ్ఛన్న వేషంలో ఉన్న మహావీర అమర్‌సింగ్!

ఆ వీర కిశోరం బాగా అలిసిపోయింది. విశ్రాంతి కోసం కైమూర్ పర్వతాలలోకి అతి నిశ్శబ్దంగా తప్పించుకు పోయింది. పట్టుకోవటంకోసమై వెంటబడ్డారు ఆంగ్లేయ సైనికులు. కాని, అమర్‌సింగ్ వారికి పట్టుబడలేదు. అత నేమైనాడో ఈనాటి వరకు ఎవరికీ ఏమీ తెలీదు. అతను తన ఆఖరి జీవితాన్ని ఎలా గడిపినదీ చరిత్ర కందని విషయమై పోయింది!

విజయంపై విశ్వాసం సన్నగిలి కుమార్‌సింగ్ రాజవంశానికి చెందిన చాలామంది స్త్రీలు మందు గుండు సామానుకు ఎదురుగా నిలిచి దానికి నిప్పంటించుకొని ఆ బ్రహ్మాండమైన ప్రేలుడులో తమ భౌతిక దేహాలను భస్మం చేసుకొని అమరజీవులయ్యారు.

ఈ ఘోరమైన రక్తపాతాన్ని చూసి శాంతి ఎంతో హృదయ విదారకంగా విలపించింది. ఎలాగో అతి కష్టం మీద తనను తాను సంబాళించుకొని, "నిస్సార్‌సింగ్! ఈ సంగ్రామంలో మనం ఎవరిచే ఓడించబడ్డామో చెప్పగలవా?" అని అడిగింది శాంతి.

"ఇందులో చెప్పడానికేము ఉంది? ఫలితం స్పష్టంగా కనిపిస్తూనే ఉందిగా! ఆంగ్లేయుల చేతుల్లో మనం ఓడిపోయాం" అన్నాడు నిస్సార్‌సింగ్.

"నువ్వు పొరబడుతున్నావు, నిస్సార్‌సింగ్! మనం ఆంగ్లేయుల చేతుల్లో ఓడిపోలేదు. జాతీయ సమైక్యం లోపించిన కారణంగా మనల్ని మనమే ఓడించుకున్నాము. ఆత్మాభిమానం లేని స్వార్థపరులైన కొంతమంది మన భారతీయులు ఈ సమరంలో ఆంగ్లేయుల పక్షం చేరడంవల్ల, మన ఓటమికి మనమే కారణం అయ్యామని నేను అభిప్రాయపడుతున్నాను!" అంది శాంతి ఎంతో బాధతో.

నిస్సార్‌సింగ్ బాగా కళ్ళు తెరిచి శాంతివేపు చూసి, "ఔను, శాంతీ! నువ్వు అన్నది నిజం. మనల్ని మనమే ఓడించుకున్నాము. భవిష్యంలో దూరదృష్టి కలవాలి. మాతృదేశ స్వాతంత్ర్య సముపార్జనకు నువ్వు రూపొందించిన పథకం నా కిప్పుడిప్పుడే అర్థమవుతోంది!" అంటూ ఆమెను తనివితీర కౌగలించుకున్నాడు. ★